## పెన్నమ్మ ఒడికి గణనాథుడు



**సిద్ధవటం సెప్టెంబర్5 ప్రభాతవార్త:**
సిద్ధవటం మండలం జంగాలపల్లె ఎస్సీ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూ వేలం శుక్రవారం మధ్యాహ్నం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించారు హెచ్చు దారుడుగా డేగల చిన్న కొండయ్య20 కిలోల లడ్డు 36 వేలకు స్వామివారి ప్రసాదం దక్కించుకున్నారు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు అనంతరం ప్రత్యేక కోలాటాలు మధ్య పెన్నమ్మ ఒడికి నిమజ్జనానికి గణనాథుడిని తరలించారు ఈ కార్యక్రమంలో టీచర్ రమణయ్య సర్పంచ్ ప్రతినిధి శీను ఎస్పై మునయ్య ఓబులేసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 7న మల్లేశ్వర స్వామి ఆలయం మూత

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**
మండలంలోని గంగనపల్లి గ్రామంలో వెలసిన పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఈనెల 7న చంద్రగ్రహణం కారణంగా మూయబడుతుందని తిరిగి 8వ తేదీ సోమవారం తెల్లవారుజామున సంప్రోక్షణ చేసి 5 గంటలకు ఆలయం తెరచి పుణ్యాహవాచనం, ఆలయ శుద్ధి, స్వామి వారి అభిషేకం అనంతరం సర్వదర్శనం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ నాయక్ తెలిపారు.

## విశ్రాంత గురువులకు మానవత సత్కారం.



**చిట్వేలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**
మాజీ రాష్ట్రపతి,ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఎంఈఓ ప్రాంగణంలో విశ్రాంత ఉపాధ్యాయులు తురక రంగారెడ్డి, దొడ్లవాగు శ్రీనివాసులు, లీలావతిలను చిట్వేలి మానవతా శాఖ ఘనంగా సత్కరించింది. శాలువా,పూలమాలతో పాటు పూల మొక్కలను ప్రధానం చేశారు. సత్కారం పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ బోధనా వృత్తి ఉన్నతమైనదని, తమకు జ్ఞానాన్ని పంచే అవకాశం ఇచ్చిన భగవంతునికి రుణపడి ఉంటామని అన్నారు. ప్రతి గురువు సర్వేపల్లి రాధాకృష్ణ సూచించిన మార్గాలను పాటించాలన్నారు. పిల్లలకు విద్య పట్ల ఇష్టం చేకూరేలా బోధన ఉండాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమన్నారు. అట్టి గురువులను స్మరించుకోవడం, సత్కరించడం పిల్లలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్,రమాదేవి,చలమారెడ్డి,నాగన్న,వెంకట సుబ్బయ్య, మానవతా బాధ్యులు సాయిరాం,ముని రావు,వీరాంజనేయ రాజు, సుబ్రహ్మణ్యం రెడ్డి, సుధీర్ రెడ్డి, చంద్రమోహన్, జానీ, రోళ్ల మోహన్, సుబ్బరాజు, కావేరి చంద్ర, సిఆర్‌పి చంద్ర, పెంచలయ్య పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన...

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



తమ రెక్కల కష్టంతో నిరంతరం కష్టపడుతూ తమ పని తాము చేసుకుంటన్న రజకులపై ఇటీవల దాడులు అధికమయ్యాయని రాష్ట్ర టూరిజం బోర్డు మాజీ డైరెక్టర్, రాష్ట్ర రజక సంఘం నాయకులు లోగిడి జయన్న అన్నారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని నాగాయలంకలో రజక కులానికి చెందిన వెంకటేశ్ పై కొంత మంది తెదేపా నాయకులు దూషించడమే కాక భౌతిక దాడులు చేశారని ఆరోపించారు. వెంకటేశ్ గృహ కోల్పోవడంతో స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వేంకటేష్ ను లోగిడి జయన్న పరామర్శించారు. బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రజకులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని.. దాడులను నివారించడంలో బాబు ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రజకుల అభివృద్ధి చేస్తామని మొసలి కన్నీరు కారుస్తున్నారు. రజకులపై దాడులు చేస్తుంటే పట్టించు కోలేదన్నారు. దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రక్షణగా ఉంటామని సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నేరవేర్చక పోవడం కారణంగానే రజకులపై ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రజకులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు.

## అభివృద్ధి నిరోధకులు ఎవరనేది ప్రజలకు తెలుసు



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి నిరోధకులు ఎవరిని ప్రజలకు తెలుసు అని వైసిపి పాలనలో 1155 అభివృద్ధి పనులు చేపట్టామని కూటమిపాలన వచ్చి ఏడాదిన్నర గడిచిన ఏమి అభివృద్ధి చేశారో స్పష్టం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షులు భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకులు ఈ.వి. సుధాకర్ రెడ్డి గత వైసీపీ పాలనలో కౌన్సిలర్లకు ఎటువంటి స్వేచ్ఛ లేదని, అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి చెప్పినదే చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలలో వీరిరువురే అన్ని కార్యక్రమాలు చేయడంతో పాటు దాదాపు 30 వేల రూపాయల వరకు ఆ కౌన్సిలర్ తో ఖర్చు చేయించారని మాట్లాడారని, మరి గత 15 నెలలుగా మున్సిపల్ పరిధిలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేయని టిడిపి వారు కేవలం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే 33వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయించి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మిగిలిన టిడిపి నాయకులంతా విచ్చేసి ఆర్భాటంగా నిర్వహించడం, ఈ.వి. సుధాకర్ రెడ్డి కూడా పాల్గొనడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. తమ పాలక మండలి చేసిన అభివృద్ధి తెలపాలన్న ఈ.వి. సుధాకర్ రెడ్డి మున్సిపల్ పార్కు, టూ టౌన్ పార్క్, స్మార్ట్ స్ట్రీట్, అమృత్ పథకం, నాడు నేడు, మున్సిపల్ రూములు, మున్సిపల్ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి ఆదాయాన్ని పెంచామని వివరించారు. ఇకనైనా ఇ.వి. సుధాకర్ రెడ్డి అనవసర విమర్శలు మానుకోవాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీలో చేరడం ప్రతిపక్ష నాయకులను విమర్శించడం పరిపాటి అయిందన్నారు. ఇకనైనా ఆయన తమ వైస్ ఛైర్మన్ ఖాజా పై విమర్శలు మానుకోవాలని లేని పక్షంలో మురళీ చరిత్ర మొత్తం విప్పుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి ఆదేశాలతో మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న కమిషనర్

**ప్రొద్దుటూరు; సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి నాయకుల ఆదేశాలతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ వేలపాటకు సంబంధించి పాలకమండలిలో చర్చించేందుకు సమావేశాలు నిర్వహించకుండా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాత కోట బంగారు మునిరెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి ముఖ్య ఆదాయ వనరు ఎగ్జిబిషన్ అని, దీనికి సంబంధించి 2 నుండి 3 నెలల ముందు కౌన్సిల్ సమావేశంలో అజెండా ద్వారా ప్రవేశపెట్టి, కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత ఛైర్మన్ సూచన మేరకు టెండర్ కు పిలవాలని, ఎగ్జిబిషన్ గుత్తేదారు కూడా కనీసం 15 రోజుల ముందే అక్కడ పలు ఏర్పాట్లు చేసుకోవాల్సి వుంటుందని వివరించారు. కాగా ప్రస్తుత కమిషనర్ రవిచంద్రారెడ్డి కేవలం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచనల మేరకే ఆగస్టు నెలలో నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారని, అజెండా శుక్రవారం ఛైర్మన్ ఛాంబర్ కు చేరడం అతని నిబద్ధతకు నిదర్శనమని వ్యగ్యంగా విమర్శించారు. కేవలం ఎగ్జిబిషన్ టెండర్ ను టిడిపి వారికి అందించాలనే కమిషనర్



టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచనల మేరకే ఈ తతంగం జరిపారని ఆరోపించారు. ఆగష్టు నెలలో కౌన్సిల్ సమావేశంపై తాము అసిస్టెంట్ కమిషనర్‌ను కూడా కోరామని, కమిషనర్ ఆయన పనిచేసే మున్సిపాలిటీ పరిధి దాటి వెళితే ఛైర్మన్ కు తెలపాల్సి వుంటుందని, అలా చేయక పోగా ఛైర్మన్ ఫోన్ కాల్‌కు కూడా సమాధానం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ విషయమై తాము కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తులు

**ముద్దనూరు.సెప్టెంబర్05. ప్రభాతవార్త:**
పట్టణ పరిధిలోని కడప తాడిపత్రి ప్రధాన రహదారి పక్కన ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న లేతి మిషన్ ఆవరణలో ఏర్పాటు చేసి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని కాపర్ వైరు ను దొంగలించడానికి ప్రయత్నించి విఫలం చెందిన ఘటన తెలిసినదే. ఉన్నతాధికారుల సూచనల మేరకు విద్యుత్ శాఖ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి ఆదేశాలతో ఏఈ శ్రీనివాసుల రెడ్డి రెడ్డి శుక్రవారం నాడు విద్యుత్ నియంత్రికకు మరమ్మత్తులు చేపట్టి వాడుకోలోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. మండలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లపై దొంగతనాలు అధికం కావడంతో అధికారుల సూచనల మేరకు ఏ ఈ పర్యవేక్షణలో గురువారం రాత్రి మండలంలోని ముద్దనూరు, బొందలకుంట, మంగపట్నం గ్రామాలలోని విద్యుత్ సబ్స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను లైన్ ఇన్స్పెక్టర్ యోగానంద రెడ్డి, రఘునాథ రెడ్డి పర్యవేక్షించినట్లు తెలిపారు.

## ఏపీ జెఏసి ఛైర్మెన్‌ను సన్మానించిన నాయకులు



**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**
ఏపీ ఎన్జి జి వో రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మెన్ కామ్రేడ్ ఆలపర్తి విద్యాసాగర్ అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వైస్ ఛైర్మెన్ గా ఢిల్లీలో ఎన్నికయ్యారని జేసిన కడపజిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఏఐఎస్ జిఇఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి జగదీష్ తో కలిసి ఎన్నికైన వారిని జిల్లా జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో జేసిన కడపజిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవికుమార్,జిల్లా నాయకులు నిత్యపూజయ్య, సీటీ ఉపాధ్యక్షులు పద్మనాభం, ముద్దనూరు కార్యదర్శి జాసన్ ఉన్నారు.

## హత్యాయత్నం కేసులో 6 మంది అరెస్ట్



**మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త.**
హత్యాయత్నం కేసులో 6 మంది నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నిందితులని అరెస్టు చూపించారు. అరెస్ట్ కు సంబంధించి డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మదనపల్లె పట్టణం బికేపల్లి కాలనీకి చెందిన షేక్ సలీం భాషా కు రాయచోటికు చెందిన షేక్ జావేద్, షేక్ షామీర్ హుస్సేన్ లకు ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో గత కొద్ది కాలంగా ఇరు కుటుంబాల వారు పలుమార్లు ఘర్షణలకు పాల్పడ్డారు. ఎలాగైనా మదనపల్లి బీకే పల్లి కాలనీలో ఉన్న షేక్ సలీం బాషా చెందిన ఇంటిని స్వాధీనం చేసుకోవాలన్న ఉద్దేశ్యం తో షేక్ జావేద్, షేక్ షామీర్ హుస్సేన్ లు తన బంధువులైన షేక్ ఇలాహీ, వేంపల్లి మస్తాన్, షేక్ అమీర్ సాహెబ్, కొమ్మిరి శెట్టి విశ్వనాథ్ లను వెంటబెట్టుకొని ఈనెల 3 తేదీ ఉదయం మదనపల్లె పట్టణంలోని బీకేపల్లి కాలనీకి వచ్చారు. ఇంటి ముందు గేట్ ను ధ్వంసం చేస్తుండగా కింద పోర్షన్ లో అద్దెకుంటున్న బుక్యా రమేష్ నాయక్ ఎందుకలా చేస్తున్నారని అడ్డగించాడు. మొదట గేట్లు తీయాలని బలవంతం చేయగా, రమేష్ నాయక్ తీయకపోవడంతో కులం పేరు తో దుషస్తూ, వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పంటించారు. అదే సమయం లో అటుగా వచ్చిన స్థానికుడు ప్రశ్నించడంతో అతని ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరడంతో నిందితులు పరారయ్యారు. ఈశ్వర్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను స్థానిక రామారావు కాలని ఆటోస్టాండ్ వద్ద అరెస్టు చేశారు. నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా ను డిఎస్పీ అభినందించారు.

## వృద్ధ దంపతులు పెన్నా నదిలో దూకి ఆత్మహత్య

**సిద్ధవటం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త.**



చెన్నూరు పాత గాంధీ నగర చెందిన ఆవుల వెంకటసుబ్బయ్య భార్య నాంచారమ్మ వృద్ధ దంపతుల పెన్నా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు వృద్ధ దంపతులు గురువారం తమ ఒంటిపై ఉన్న నగలు మరియు నగదు ఇంటిదగ్గర పెట్టి వృద్ధులు కనపడకుండా పోవడంతో తన కుమారుడైన రాంబాబు చెన్నూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా సిద్దవటం మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమాంబ అమ్మవారిని దర్శించుకొని కాసేపు అక్కడే విశ్రాంతి తీసుకుని పెన్నా నదిలోకి మొదట నాంచారమ్మ దూకగా కాసేపు అటు ఇటు తిరుగుతూ తడబడి వెంకటసుబ్బయ్య కూడా పెన్నాలో దిగాడు. ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల నందు నమోదు అయ్యాయి మృతి చెందిన వృద్ధ దంపతుల కుమారుడు రాంబాబు ఫిర్యాదు మేరకు ఎస్సై మొహమ్మద్ రఫీ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు ఐదుగురు జాలర్ల సహాయంతో పెన్నాలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా మాచుపల్లి గ్రామ సమీపాన ముళ్ళ పొదల్లో మృదేహాలు ఉన్నట్లు జాలర్లు గుర్తించి పెన్నా నది ఒడ్డున చేర్చారు. పెన్నా నది ఒడ్డున రిమ్స్ వైద్యుడు దినేష్ శవ పరీక్ష అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించగా వారి స్వగ్రామమైన చెన్నూరు గ్రామానికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు బాబయ్య నాయక్, హెడ్ కానిస్టేబుల్ నాయక్, స్థానిక పోలీసు శివప్రసాద్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి వేడుకలు

**దువ్వూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దువ్వూరులో శుక్రవారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ పండుగను నిర్వహించారు. పండుగ సందర్భంగా దస్తగిరి స్వామి దర్గా వద్ద భక్తులకు దర్గా కమిటీ అన్నదాన సౌకర్యం ఏర్పాటు చేశారు.

## నారాయణ విద్యా సంస్థలో గురుపూజోత్సవం



**వేంపల్లి:సెప్టెంబర్ 05:(ప్రభాత వార్త)**
స్థానిక వేంపల్లి పట్టణంలోని నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాల మరియు కళాశాలలో నేడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేంపల్లి మండల టిడిపి ఇన్చార్జ్ అంజి గుట్ట రఘునాథ రెడ్డి మరియు గండి ఛైర్మన్ వెంకట స్వామి విచ్చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో గురువులను పూజించి వారు చెప్పిన విషయాలను పాటించి ప్రతి ఒక్క విద్యార్థి కూడా అనేక రంగాలలో స్థిరపడాలని చెప్పి ఆకాంక్షిస్తూ ఈ విద్యాలయం అంచెలంచెలుగా ఎదగాలని ఆశీర్వదించారు. నారాయణ విద్యా సంస్థ ఛైర్మన్ కొట్టే నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువు కంటే ముందు సంస్కారం అలవడాలని తల్లి దండ్రులను గురువులను పూజించాలని సరైన క్రమశిక్షణ అలవర్చుకొని పెద్దలను గౌరవించే సంస్కారం కచ్చితంగా విద్యార్థులలో ఉండాలని వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పి కొనియాడారు. అదేవిధంగా ఈ విద్యా సంస్థ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ వారిలో ఇద్దరినీ ఉత్తమ ఉపాధ్యాయులుగా వెంకట రమణారెడ్డి మరియు ఎన్ అశ్వినిని ఎంపిక చేసి వారిని బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారం



**వేంపల్లి; సెప్టెంబర్ 05 (ఆంధ్రప్రభ):**
భారతీయ సంస్కృతి గురువులకు విశిష్ట స్థానం కల్పించిందని, గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారానికి నిదర్శనం అని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి మండలం ,గుర్రాల చింతలపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు వైవి మునీశ్వర్ రెడ్డిని , వేంపల్లి రాజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చప్పిడి శిరీషను, వేంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ బి గోపాల్ నాయక్ ను, అల్రెడ్డిపల్లి సెకండరీ గ్రేడ్ టీచర్ సి జి గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ,గురువులకే గురువు అని ,ఆయన పుట్టినరోజు అయిన సెప్టెంబర్ ఐదును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ ,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, పాల్ సుధాకర్, నాగరాజు, రమణ, బద్రి, వినయ్ తదితరులు. పాల్గొన్నారు.

## కూటమి నాయకులారా సిగ్గు అనిపించడం లేదా?

**వేంపల్లి: సెప్టెంబర్ 05 (ప్రభాత వార్త):**
గ్రామపంచాయతీ దుస్థితి చూచి సిగ్గనిపించడం లేదా అని కూటమి నాయకులను తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా గ్రామ పంచాయతీకి రెగ్యులర్ నివీ లేదు.గత ఆరు నెలలుగా పంచాయతీలోని పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు లేవు .పారిశుద్ధం కోసం ఉపయోగించే ట్రాక్టర్లకు డీజిల్ పోయించుకునేటందుకు పంచాయతీలో డబ్బులు లేవు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సమ్మెలో ఉన్నారు .పంచాయతీలో ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభ్యంతరంగా ఆగిపోయింది .రోడ్ల విస్తరణ కార్యక్రమం అర్థాంతరంగా ఆగిపోయింది .గ్రామపంచాయతీ మురికి కూ పంగా ,నరక కూపంగా తయారైంది. పందులు, కుక్కలు ,ఆవులు, దోమలతో ప్రజలు సహజీవనం చేస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పటికైనా వేంపల్లి గ్రామపంచాయతీ దుస్థితిపై దృష్టి కేంద్రీకరించాలని స్థానిక కూటమి నాయకులకు, జిల్లా అధికారులకు తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రైతులకు అందుబాటులో లేని యూరియా

**దువ్వూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**
ప్రస్తుతం దువ్వూరు మండలంలో కేసి కాలువ ఆయకట్టు పరిధిలోను దువ్వూరు, చింతకుంట చెరువు పరిధిలో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. వరి నాటే సమయంలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో సుమారు 10 రసాయనిక ఎరువుల దుకాణాలు ఉన్నాయి. ఎక్కడ చూసినా ఒక బస్తా యూరియా కూడా కనిపించడం లేదు. అలాగే రైతు సేవా కేంద్రాల్లోనూ, మార్క్ ఫైడ్ కేంద్రంలోనూ, ఉద్యానవన శాఖకు సంబంధించిన దుకాణంలోనూ యూరియా కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. మండలంలో సుమారు 5 రోజుల నుంచి యూరియా కనిపించకపోవడంతో పలువురు రైతులు అంగళ్ళ చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు. యూరియా ఎప్పుడు వస్తుందో, రాదో వ్యవసాయ అధికారులు కూడా చెప్పలేకపోతున్నారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే యూరియా అందుబాటులోకి వచ్చేందుకు మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. రైతులకు అవసరమయ్యే సమయంలో యూరియా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కేసీ ఆయకట్టు పరిధిలో ఎక్కువగా వరి నాట్లు జరుగుతుండటంతో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.



## జయరామిరెడ్డిని పరామర్శించిన నాయకులు



**వేంపల్లె: సెప్టెంబర్ 05 (ప్రభాత వార్త):**
జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామిరెడ్డిని టీడీపీ నాయకులు పరామర్శించారు. గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యం సరిగా లేకపోవడంతో హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వేంపల్లె టీడీపీ నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి , మండల కన్వీనర్ రామమునిరెడ్డి లు కలిసి వేంపల్లె లోని ఆయన స్వగృహానికి వెళ్లి జయరామి రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని రోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. తొందరగా కోలుకొని టీడీపీ కార్యక్రమాలలో పాల్గొని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి , కూటమి నాయకులు సమిష్టిగా కలిసి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. జయరామి రెడ్డి ని పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు వీరభద్ర , మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, వేమ కుమార్ , వార్డు మెంబర్ కంతూరి వెంకటేష్, ఆదిత్యా రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, మునికుమార్, అశోక్, గంగాధర్, నాగార్జున, ఆకుల సురేష్ , చాకు, గొందిపల్లె గణేష్ తదితరులు ఉన్నారు.

## ముగ్గురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు.

**చిట్వేలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం రాయచోటి జిల్లా కేంద్రం నుంచి స్థానిక పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నట్లు హెచ్ఎం దుర్గరాజు తెలిపారు. వీరిలో పాఠశాల సహాయకులుగా పనిచేస్తున్న ఆంగ్ల బోధకులు పసుపుల రాజశేఖర్, శ్రీకాంతి మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు శివ నారాయణలు ఉన్నారు. తమ పాఠశాల నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపిక అవడం పట్ల బాధ్య ఎంఈఓ లు కోదండ నాయుడు,ఈశ్వరయ్య హెచ్ఎం దుర్గరాజు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్త జయంతి వేడుకలు



**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 05 ప్రభాత వార్త :**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాలలో భాగంగా ఈరోజు వాసిబియన్ గురువుగా భావిస్తున్నటువంటి మాకుప్రతి విషయంలో చేదోడుగా ఓ తోడుగా సలహాలు చెబుతున్న ముందుండి నడిపిస్తున్న మా గురువులు. కుప్పం వెంకట సుబ్బారావు, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ సన్మానించడం జరిగినది. బద్వేల్ వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య,సెక్రెటరీ బచ్చు వెంకట సందీప్ కుమార్, ట్రెజరర్ బైసాని స్నుమతు వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ తులసి వసుంధర, ట్రెజరర్ ఉరిమి పద్మావతి ల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో. ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా వచ్చినటువంటి. ఆర్యవైశ్య వర్తక సంఘం. కొండపల్లి చిన్న సుబ్బారావుకి ధన్యవాదములు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బద్వేల్ కొండపల్లి వెంకటసుభాష్, కుమార్.సరస్వతీ పథకం ఇన్చార్జ్ చాటుకుంటూ వెంకటసుబ్బయ్య జోన్ ఛైర్మన్ భార్గవ్ తో పాటు పలువురిని శాలువాతో సత్కరించారు. అనంతరం వారి సేవలను అభినందించారు, ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు అనుముల శెట్టి సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి లు మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాలలో భాగంగా బద్వేల్ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు, అలాగే సమాజంలో సేవ చేసిన వారిని గుర్తించి వారిని అమ్మవారి సన్నిధిలో సత్కరించడం జరిగిందన్నారు, బద్వేల్ ప్రాంతంలో అనేకమంది నిరుపేద వైశ్యులు ఉన్నారని వారందరినీ కూడా అన్ని రకాలుగా చేతిని ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు కోరారు.

## వైభవంగా శ్రీ రంగనాథుని కల్యాణోత్సవం

**పులివెందుల, సెప్టెంబరు 5, ప్రభాత వార్త:**
పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో స్వామివారి నూలు పూజా పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణరాజేష్ శర్మ నేతృత్వంలో భక్తులు చల్లా వంశీయుల సహకారంతో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ రంగనాథ స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాల నడుమ భక్త జనసందోహంతో వేద మంత్రోచ్చారణతో కమణీయంగా స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షులు వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, అంకాలమ్మ దేవస్థానం ఛైర్మన్ బ్యాటరీ ప్రసాద్, పెద్దిరాజు, తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు అనంతరం వారికి ఆలయ ఛైర్మన్ సుధీర్ రెడ్డి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణ అనంతరం చల్లా వంశీయుల సౌజన్యంతో వేల మందికి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఆలయ ఈఓ వెంకటరమణ మాట్లాడుతూ గత నెల 28వ తేది నుండి ఈ నెల 5వ తేది ఈ ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయని తెలిపారు. ప్రతిరోజు ఉదయం స్వామివారికి అభిషేకాలు, ఆర్చన,నివేదన,మహా మంగళ హారతి,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఉత్సవాల్లో ప్రతిరోజు వివిధ రకాల వాహనాలపై స్వామివారు దర్శనమిచ్చారని తెలిపారు.కల్యాణోత్సవంతో నూలుపూజ ఉత్సవాలు ఘనంగా ముగిశాయన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఛైర్మన్ సుధీకర్ రెడ్డి,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు,వాసవి ఆలయ ప్రధాన అర్చకులు సాయి భరద్వాజశర్మ,ఆలయ పాలకమండలి సభ్యులు కాంభోజి మల్లికార్జున, దశరథ రామిరెడ్డి, మాధవాచారి, మేడం దినేష్ కుమార్,ఆలయ సిబ్బంది,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



## పోరుబాటకు తరలి రావాలి

**సిద్ధవటం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త.**
రైతుల సమస్యలపై వైసీపీ నిర్వహించే పోరుబాటకు తరలిరావాలని మండల వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠా రెడ్డి మండలంలోని రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతున్నల సమస్యలపై ఈ నెల 9వ తేదిన అన్నమయ్య జిల్లా, కడప జిల్లా కేంద్రంలో తలపెట్టిన ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాలి



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :
స్థానిక రాణి తిరుమలేవి డిగ్రీ కళాశాలలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తమటం చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ తరుణింద్ర శేఖర్, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధ్యాపకుడు సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులందరినీ ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు, ఏవో రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానం

మైదుకూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:



మున్సిపాలిటీలోని కడప రోడ్డు సాయినాథ్ పురం మండల ప్రజా పరిషత్ మోడల్ స్కూల్ నందు పెన్షనర్స్ సమావేశమయ్యారు. ఈ సమావేశమునకు పెన్షనర్స్ అధ్యక్షుడు సుబ్బరాయుడు అధ్యక్ష వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలతో పూజించడం జరిగింది. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులైన ఏవి.సుబ్బన్న మరియు జి.దేవదాస్, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సెక్రటరీ ఏవి.రమణ, గౌరవ అధ్యక్షులు పి.ఓబన్న, కమిటీ మెంబర్లు ఖాజా హుస్సేన్, వై.వి చలమయ్య, ఎం.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధనతో పాటు మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దడమే భారతీయ గురువుల ప్రత్యేకత



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :
స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శుక్రవారం సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ బాలేపల్లి రవిశంకర్ ముఖ్య అతిథిగా, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ మట్టిముద్దకు కళాత్మక రూపాన్ని ఇచ్చి సమాజంలో గౌరవమర్యాదలు వచ్చేలా తీర్చిదిద్దేవారే గురువులు. వారి ఋణం వెలకట్టలేనిదన్నారు. రవిశంకర్ మాట్లాడుతూ గురువులకు తరగని సంపద శిష్యులేనన్నారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు పునర్జన్మనిస్తాడన్నారు. ప్రభుత్వ శాఖలో ఉపాధ్యాయులుగా సుదీర్ఘ కాలం పనిచేసి పదవీ విరమణ పొందిన, ఉపాధ్యాయులకు, ప్రైవేటు విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ఉపాధ్యాయులకు వెరసి 20 మంది ఉపాధ్యాయులను దుశ్శాలువ, హారంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్కటవేముల హరినారాయణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విజయమోహన్ రెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, ఉపాధ్యక్షుడు సాయికుమార్, కోశాధికారి భోగా గంగాధర్, జిల్లా అధ్యక్షుడు బత్తల వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, రామిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## కారుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్, 05 ప్రభాతవార్త



మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి లోని పాత మసీదు సమీపంలో డీలర్ అన్వర్ భాష మారుతి కారుకు శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు కారుకు నిప్పు పెట్టినట్లు బాధితుడు అన్వర్ భాష తెలిపారు తన ఇంటి సమీపంలోని చెట్టు కింద కారు కొన్ని సంవత్సరాలుగా పెడుతున్నామని తెల్లవారుజామున నిద్రపోయే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కారుకు పెట్రోల్ పోసి నొప్పి పెట్టారు. ఈ సందర్భంగా కారు కాలు కుంటూ టైరు పగిలిన వెంటనే శబ్దం వచ్చి బయటకు వచ్చి చూసేసరికి కారు అప్పటికే సగం దగ్ధమైంది దీనిని సుమారు నాలుగు లక్షల పైగా చేస్తుందని ఆయన తెలిపారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై రవీంద్రబాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు వేరకు బాధితుడు అన్వర్ భాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తావని ఎస్ఐ తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 05 ప్రభాతవార్త



తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో కోనంపేట సర్పంచ్ లక్ష్మీ నారాయణ ఆధ్వరంలో శుక్రవారం కోనంపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు కార్యక్రమానికి 150 మంది కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు అనంతరం 20 మందిని తిరుపతికి రెఫర్ చేసినట్లు సర్పంచు లక్ష్మీనారాయణ తెలిపారు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడిందని సర్పంచ్ లక్ష్మీనారాయణ తెలిపారు అనంతరం సర్పంచ్ లక్ష్మీనారాయణ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వెంకటేష్ కుమార్ హాస్పటల్ సిబ్బంది సర్పంచులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

రామసముద్రం సెప్టెంబర్ 5ప్రభాతవార్త
రామసముద్రం మండలం లో ముస్లిం సోదరులు శుక్రవారం మిలాద్ ఉన్ నబీ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా హజ్రత్ సిఖంధర్ షా వల్లి దర్గా గొల్లపల్లె లో మున్వర్ సాబ్, ప్యారాసాబ్, కె. మస్తాన్ మాట్లాడుతూ అనంత కరుణామయు డైన అల్లాహ్ సర్వమానవాలి శ్రేయస్సు శాంతిని నెలకొల్పడంకోసం ఆఖరి ప్రవక్త మహ్మద్ ను ఎన్నుకున్నట్లు అంతిమ (దైవగ్రంథం )పవిత్ర ఖురాన్ లో చెప్పబడిందని వారు పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త చూపిన అడుగు జాడల్లో ప్రతిముస్లింసోదరులు నడవాలని సూచించారు. మండలకేంద్రంలోని దిన్నిపల్లె సమీపంలో ఉన్న హజ్రత్ మన్ ఫీర్ సయ్యద్ మస్తాన్ షా ఖాదీ దర్గా లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దర్గాలో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు. రచ్చ దగ్గర ఉన్న మున్వర్ అలీషా ఖాధరీ దర్గాలో దీపారాధన, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముక్తార్ అహ్మద్, మున్నా, సయ్యద్ బాషా, సికిందర్, తోషిబ్, ఎస్. సికిందర్ మహ్మద్అలీ, చాన్‌బాషా, సాధిక్ బాషా, అప్సర్ సయ్యద్‌ఫీర్, జమృత్‌భీ ప్యారాసాబ్, కుటింబీకులు, పాల్గొన్నారు.

## తెలుగు యువతచే టాలెంట్ పోటీల పోస్టర్ల ఆవిష్కరణ



ఫోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :
పట్టణంలోని చౌడేశ్వరీ కళ్యాణ మండపంలో ఈనెల 13న జరగబోయే దిల్లానా ధి మెగా పెస్టఆఫ్ టాలెంట్ పోటీల పోస్టర్లను శుక్రవారం తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా జరుగుతున్న థిల్లానా సాంస్కృతిక పోటీలను ఈ ఏడాది కూడా ఘనంగా జరిపి విజయవంతం చేయాలని కోరారు. థిల్లానా నిర్వాహకుడు డ్యాన్స్ మాస్టర్ వెంకటేష్ మాట్లాడుతూ డ్యాన్స్ సింగరింగ్, పైటింగ్, మోహింది, షార్ట్ ఫిలింలో పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ఈనెల 10వ తేదిలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 96764 99064 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, దిలీప్, పునిత్‌కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో ఆదిత్య విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 18మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. టాప్ అకాడమి సంస్థ హెచ్ఆర్ మేనేజర్ ధిరజ్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు జరిగాయాన్నారు. 18మంది విద్యార్థులు రూ.3.5లక్షల వార్షిక వేతనంతో ఆ సంస్థకు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఉన్నత శిఖరాలను అదిరోహించి, తల్లిదండ్రులకు, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, ప్లెస్‌మెంటు అధికారి మనోజ్‌కుమార్, విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వెలిసిన వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని స్మరించుకొంటూ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ టిఎన్.హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశల తరగతి గదులను పరిశీలించి విద్య, బోధన విదానాన్ని అడిగి తెలుసుకొన్నారు. వెలుగు వృద్దాశ్రమాన్ని పరిశీలించి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం సర్వేపల్లె రాధాక్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిఎన్.రఘునాథ్‌రెడ్డి సహకారంతో వెలుగు సంస్థను స్థాపించి దివ్యాంగులలో వెలుగులు నింపారని, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించేవారే గురువులన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులందరిని శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ట్రెజరర్ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా శ్రీనివాసులు


బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 05 ప్రభాతవార్త :



మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేయుచున్న తుపాకుల శ్రీనివాసులు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డ్ ను అందుకోవడం జరిగింది. జిల్లా కేంద్రంలో, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీలు రామ గోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఈ అవార్డును అందుకున్నారు.

## 8న బహిరంగసభ జయప్రదం చేయండి


బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 05 ప్రభాతవార్త :



వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు ఈనెల 8,9, 10 తేదీలలో కడప నగరంలో జరుగుతున్న నేపథ్యం లో 8వ తేదీన జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను పెద్ద ఎత్తున రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలంటూ శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోవిందు మండల నాయకులు సునీల్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం రైతులు గ్రామీణ పేదల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిందని చేస్తూనే ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా ఇతర రాష్ట్రాల ముఖ్య నాయకులు హాజరు అవుతున్నారని కావున మండలంలోని రైతులు వ్యవసాయ కార్మికులు బహిరంగ సభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నరసింహులు, అరవిండ్‌లు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు రమణ రెడ్డి

పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, చైర్మన్ దేశాయి మార్కారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన కలసపాడు మండలంలో కన్నం వారి పల్లెలో పనిచేస్తున్న రమణారెడ్డి , పోరుమామిళ్ల మండలం రామేశ్వరంలో పనిచేస్తున్న రామచంద్రారెడ్డి , ఇటీవల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సి.జి.సి .అవార్డు ప్రకటించడం జరిగింది. అందులకు మన తెలుగు వానిగా మన ప్రాంతపు వాసిగా పాలకొలను రమణారెడ్డి ని, కళాశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ తనదైన శైలి లో పాఠశాల ను ప్రత్యేక గుర్తింపు తెచ్చి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను. మెరిట్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దారన్నారు.

## యూరియా కొరత గురించి పోస్టు కార్డు ఉద్యమం



పోస్ట్ ఆఫీస్ బాక్సులు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:
కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వలన బహిరంగ మార్కెట్‌లో యూరియా దొరక్క రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారస్తులు ఎక్కువ ధరకు యూరియా అమ్ముతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నది. ఈ విషయమై మన పీలేరు నియోజకవర్గంలో కూడా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదు. అందుకని ప్రభుత్వం కండ్లు తెరిపించడానికి సత్వరమే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడానికి పోస్టు కార్డుల ద్వారా తమ నిరసన తెలియజేసేలా పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగినది. వైకాపా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పోస్టు కార్డుల ద్వారా యూరియా కొరత సమస్య త్రీవ్రత గురించి తెలియజేయాలని కోరుతున్నాము. ఇందులో మీ గ్రామాలలోని ప్రతి రైతును తప్పనిసరిగా భాగస్వామ్యం చేయవలసిందిగా మనవి చేస్తున్నాము, యూరియా గురించి మన పార్టీ తలపెట్టిన ఈ పోస్టు కార్డు ఉద్యమములో వై.ఎస్.ఆర్ సి.పి క్యాడర్ అంతా పెద్ద ఎత్తున పాల్గొనాలన్నా రు. పోస్టు కార్డును ఏ విధంగా వ్రాయాలో కూడా నమూనా పంపుతున్నాము. రాసిన తర్వాత మీ గ్రామాల్లో అందుబాటులో ఉండే పోస్టు బాక్స్ లలో కార్డు వేస్తూ ఫోటో తీసి మన వాట్సప్ గ్రూపులో పంపవలసిందిగా కోరుచున్నామని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది : కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి



ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :
విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృతి పవిత్రమైందని విశ్వం విద్యాసంస్థల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విశ్వం సిబిఎస్ఈ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులకే సాధ్యం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు టెన్నికాయిన్, వాలీవాల్, త్రోబాల్ తదితర ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియ మాట్లాడుతూ పాఠశాలకు ఉపాధ్యాయులు మూల స్థంభాలాంటివారని విద్యార్థుల వారి సామర్థ్యాన్ని చేరుకోవడానికి మార్గ నిర్దేశం చేసి వారిని ఉన్నతస్థాయికి తీసుకెళ్ళేది ఉపాధ్యాయులేనని ఆమె కొనియారు. విద్యాసలహాదారుడు డాక్టర్ కాశయ్య మాట్లాడుతూ భవిష్యత్తును రూపొందిచడంలో, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని కొనియాడారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. పలువురు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రిచే ఉత్తమ పురస్కారాలు

కలికిరి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కలికిరి మండల ఉపాధ్యాయులు శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డులు అందుకోవడం జరిగింది. మండలంలోని కలికిరి పంచాయతీ చింతమాకులపల్లె ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు డి.భారతి, కలికిరి పంచాయతీ బొమ్మరవారిపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు ఎన్.సరిత, ముర్రేవాండ్లపల్లె పాఠశాల ఉపాధ్యాయురాలు పి.సుగుణ, మహల్ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయుడు ఇజాజ్ అహ్మద్, కలికిరి ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం మురాద్‌షావల్లీ, మేడికుర్తి పాఠశాల ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డిలు ఉపాధ్యాయుల అవార్డుకు ఎంపికయ్యారు. వారు మంత్రి, కలెక్టరు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

## కలికిరిలో ఘనంగా గురుపూజోత్సవం

కలికిరి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:



కలికిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఎంఈవో కరీముల్లా ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన దేవేంద్ర, వెంకటరమణారెడ్డి, అరుంధతీ, ప్రస్తుత ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం షబానా, మర్రికుంటపల్లె పాఠశాల హెచ్ఎం రాజారెడ్డి, గుట్టపాలెం హెచ్ఎం హరినారాయణ, గుండ్లూరు పాఠశాల హెచ్ఎం చాముండేశ్వరయ్య, రెడ్డివారిపల్లె పాఠశాల హెచ్ఎం అనురాధ గురుపూజ మహోత్సవం సందర్భంగా వారిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 నాగార్జున, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోలాహలంగా చక్కవాండ్లపల్లె వినాయక నిమజ్జనం


గాలివీడు, సెప్టెంబర్ 5(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని చక్కవాండ్లపల్లె వినాయకుడి నిమజ్జనం మహోత్సవం శుక్రవారం కోలాహలంగా జరిగింది. మధ్యాహ్నం లడ్డూ వేలంపాట అనంతరం కమిటీ సభ్యులు డప్పు వాయిద్యాల మధ్య బాణసంచాతో బాల గణేషున్ని గ్రామోత్సవం నిర్వహించారు. డీజే వాయిద్యాల నడుమ యువత నృత్యాలతో జైబోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ హోరెత్తించారు. అనంతరం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి గంగమ్మ ఒడికి చేర్చారు.

## ఉపాధ్యాయులు దిశా నిర్దేశిక మార్గదర్శకులు

పీలేరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులు సమాజానికి దిశ నిర్దేశిక మార్గదర్శకులని డీవైఈవో లోకేశ్వరరెడ్డి, ఎంఈవో పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లె రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజాన్ని తీర్చిదిద్దే మార్గదర్శకుడని, విజ్ఞానానికి, జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడని పేర్కొన్నారు. అమ్మ, నాన్న ఆలన పాలన చూస్తే ఆ తరువాత జీవితాన్ని తీర్చి దిద్దేది ఉపాధ్యాయుడేనని తెలిపారు. అనంతరం పలువురు గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా వెంకటరమణ

కెవి పల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:



జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా పీలేరుకు చెందిన మ్యాథ్స్ ఉపాధ్యాయులు బి. వెంకటరమణ అవార్డు అందుకున్నారు. పక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం మండలంలోని మేళ్లచెరువు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వెంకటరమణ మ్యాథ్స్ ఫలితాల్లో వంద శాతం ఫలితాలు సాధించడం, విద్యార్థులచే జిల్లా, రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించంలో చురుగ్గా పని చేశారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:



సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బెంగళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ కోరిజో ఎడ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ ఉద్యోగాలకు బీటెక్ అన్ని బ్రాంచ్‌లు మరియు ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సీఎస్సీ నందు 12 మంది, ఈఈలో 7 మంది, ఈసీలో ఆరు మంది, సివిల్ నందు ఒకరు, ఎంబీఏ నందు 7 మంది మొత్తం 33 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఎంపికైన వారికి శిక్షణ అనంతరం ఏడాదికి 3 నుంచి రూ.4లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి.పి.ఒ. సునీల్ అన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, మరియు హెచ్ఓడీలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## విద్యావేత్త డా.గునిశెట్టికి మానవతా పురస్కారం

పెండ్లిమర్రి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ విద్యావేత్త విద్యాశాఖ రీసోర్స్ పర్సన్ డా.గునిశెట్టి శ్రీనివాసులుకు ఉపాధ్యాయునిగా విద్యారంగంలోనే కాకుండా వివిధ సామాజిక రంగాల్లో ఆయన చేసిన సేవలను మానవతా సంస్థ గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేశారు. మానవతా ప్రతినిధులు అవటాల రామాంజులురెడ్డి, రాటాల గోపీ, సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు, వైవీయూ డా.మధుసూదనరెడ్డి, సుబ్రమణ్యం, డా.నీలవేణి తదితరులు ఆయనను దుశ్శాలువాలతో సన్మానించి మెమెంటో అందజేశారు. అలాగే గురువారం గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో ఇంటాక్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవంలో డా.గునిశెట్టిని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి గార్లతో ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానించడం గమనార్హం. గతంలో కూడా ఈయనకు పలు జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా ఆయన పనిచేస్తున్న ఎగువపల్లి జడ్పీ హైస్కూలు హెడ్మాస్టర్, సహచర ఉపాధ్యాయులు అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

రాజంపేట, సెప్టెంబర్5 ప్రభాతవా ర్త
రాజంపేట అర్బన్ పోలీసులు ఓ పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. శుక్రవారం రాజంపేట పట్నం వెంకట పల్లె రోడ్ లోని భవాని నగర్ వద్ద పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది .జిల్లా ఎస్పీ రాజంపేట అడిషనల్ ఎస్పి ఆదేశాలతో రాజంపేట అర్బన్ సీఐ నాగార్జున సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 11 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద 15120 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యక్రమాల గురించి ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే కింద తెలిపిన నెంబర్లకు ( సిఐ 9121100569, ఎస్సై 9121100570) ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యగా ఉంచుతామన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు తీవ్ర నష్టం

సుండుపల్లె, సెప్టెంబరు 05, ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వంలో రైతులకు నష్టం జరుగుతున్నదని మండల వైఎస్ఆర్సీపి నాయకులు మండిపడ్డారు. రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు యూరియా దొరకడం లేదని ఈ సమస్యతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఆర్బికేల ద్వారా రైతులకు సకాలంలో ప్రతి ఒక్కటి అందుబాటులోకి తీసుకొని వచ్చే వారిని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని వారు తెలియజేశారు. ఇప్పట్లో ఆర్.బి.కె లలో కాకుండా ప్రైవేట్‌గా యూరియాను అమ్ముతున్నారని ఆర్.బి.కె లలో బస్తా 270/ అయితే ప్రైవేటుగా. 330/ నుండి 350/ వరకు అమ్ముతూ రైతులను దోచుకుంటున్నారని వారు వాపోయారు. రైతుల పక్షాన రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9 వ తేదీ జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులకు, ప్రజానీకానికి వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆరం రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, రాష్ట్ర బూత్ కమిటీల ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్ర నాయక్, ఉప సర్పంచ్ బేరిపల్లి రఫీక్, బాబు రెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, శివారెడ్డి, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు

పెద్దమండెం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త
మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకుని శుక్రవారం మిలాద్ ఉన్నవి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు వారం రోజులపాటు ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జననం పై దర్గా వద్ద కురాన్ చదివి వినిపించారు మహమ్మద్ ప్రవక్త జననం ప్రజల కోసం తాను పడిన కష్టాలను మసీద్ ఇమాములో కురాన్ గ్రంథాన్ని పట్టించి వివరించారు అనంతరం సదింపులు భావించి ఉచిత భోజనాలను ఏర్పాటు చేశారు శుక్రవారం సాయంత్రం మహమ్మద్ ప్రవక్త ఉత్సవములను పురవీధుల గుండా తిరుగుతూ పాటల రూపంలో ఆలపించారు మహమ్మద్ ప్రవక్త జెండాలు కట్టి గంధాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి మాస భాయ్ వద్ద చదివింపులు గావించారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ మైనారి కమిటీ బృందం జమాత్లు గ్రామ ప్రజలు ముస్లిం సోదరులు ఘనంగా పాల్గొని ఊరేగింపు గావించి పాతిహాలు నిర్వహించారు.



## సూరకవాండ్ల పల్లెలో లడ్డూవేలం 65000

రామాపురం సెప్టెంబర్05. ప్రభాతవార్త



మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ సురవాండ్ల పల్లెలో శుక్రవారం వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా వినాయకుని నైవేద్య లడ్డు వేలంలో కోటిరెడ్డి బ్రదర్స్ 65 వేల రూపాయలు వేలంపాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై మా కోటిరెడ్డి బ్రదర్స్ పాటు పడతామని. సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయిన కోటిరెడ్డి తన నెలవారి జీతంలో 20శాతం గ్రామ అభివృద్ధికై కేటాయిస్తామని కోటిరెడ్డి(బ్రదర్స్) తెలిపారు. ఈ వినాయక నిమజ్జన కార్యక్రమంలో 65 వేల రూపాయలు లడ్డూవేలం పాట పాడి మాకు దక్కినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామని కోటిరెడ్డి బ్రదర్స్ తెలిపారు.

## అన్నమాచార్యులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఈ. సాయిబాబా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎం వి నారాయణ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కళాశాల టచ్ స్టోన్ విభాగం వారు విద్యార్థులకు వ్యాస రచనపోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఎస్ రేహానా మొదటి బహుమతిని గెలుపొందగా, జి సాయి వైష్ణవి రెండో బహుమతిని గెలుపొందారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఈ సాయిబాబా రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి వెన్నెముక లాంటి వారి వలన భారతదేశ భవిష్యత్తు నిర్ణయించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి ఎల్లారెడ్డి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, హెచ్ అండ్ ఎచ్ విభాగాధిపతి డాక్టర్ ఓబులపతి మరియు టచ్ స్టోన్ ఇంచార్జ్ విజయకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులే : ఎమ్మెల్యే



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులేనంటూ మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్‌వీఆర్ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులే కీలకమన్నారు. తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతారన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందన్నారు. ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పిన విశ్రాంతి ఉపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, టౌన్‌బ్యాంకు ఛైర్మన్ నాదేళ్ళ విద్యాసాగర్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, కౌన్సిలర్ గాంధీ, ఉపాధ్యాయులు మహమ్మద్‌ఖాన్, సుధాకర్, షంషీర్, జేసీబీ మధు, హరిలు పాల్గొన్నారు.

## సితార షాపింగ్‌మాల్ ప్రారంభం

### పట్టణంలో సందడి చేసిన సినీతార అనుసూయ



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

పట్టణంలోని పటేల్‌రోడ్డులో సితార షాపింగ్‌మాల్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ సినీతార అనుసూయ భరద్వాజ్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు ముఖ్య అతిథులుగా హాజరై షాపింగ్‌మాల్‌ను ప్రారంభించారు. సినీతార అనుసూయ ప్రారంభోత్సవానికి హాజరు కావడంతో పట్టణంలో జనసందడి నెలకొంది. ఉదయం 10గంటల నుంచి రాత్రి వరకు ఈ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథులు వస్తుండటంతో రోడ్డంతా రద్దీగా మారింది. ఎమ్మెల్యేకు మాల్ యజమానులు శివకుమార్, నాగమల్లేశ్వరరావు, ఆనందకుమార్, సాయికిరణ్, టీడీపీ సీనియర్ నాయకులు పల్లిపాల రామకృష్ణ, కౌన్సిలర్ తులసీరామకృష్ణలు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. సినీతార, ఎమ్మెల్యే ఇరువురు కలసి జ్యోతి ప్రజ్వలన, రిబ్బన్ కటింగ్ చేసి మాల్‌ను ప్రారంభించారు. సినీతార అనుసూయను చూసి ఒక్కసారిగా అభిమానులు, యువకులు, మహిళలు కేరింతలు కొట్టారు. మాల్ యజమానులు ఆమెకు శాలువ కప్పి సన్మానించారు. ప్రారంభోత్సవం అనంతరం ఆమె మాల్‌లో పలు రకాల చీరలు, డ్రస్సులు, మదీదార్, కుర్తి, షర్ట్స్ ఆకట్టుకునేలా, నాణ్యతా ఉన్నాయని కొనియాడారు. ఈ ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, నిస్సార్‌అహ్మద్, రాటకొండ బాబురెడ్డి, ఛైర్మన్ జంగాల శివరామ్, అప్పినపల్లి భాస్కరాచారి, ఆయల మల్లికార్జునలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ కు ప్రత్యేక పూజలు

రామసముద్రం సెప్టెంబర్5 ప్రభాతవార్త



రామసముద్రం మండలకేంద్రంలో ని బీసీ కాలనీ వద్ద వెలసిన దుర్గమ్మ ఆలయం నందు శుక్రవారం రోజున భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయప్రాంగణంలో మామిడి, వేపాకుతో తోరణాలు కట్టి ముస్తాబు చేశారు. దుర్గమ్మకు పలురకాల పుష్పాలు, నిమ్మకాయల హారం, వేపాకుతో అలంకరణ చేశారు. పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గౌతమ్ పాఠశాలలో ఓనం వేడుకలు



గాలివీడు, సెప్టెంబర్ 5(ప్రభాతవార్త):

కేరళ రాష్ట్రం ప్రత్యేక పర్వదినమైన ఓనమ్ పండుగను స్థానిక గౌతమ్ పాఠశాలలో కేరళ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో పాల్గొని పువ్వులను అలంకరించి, సాంప్రదాయ ఆటలు, పాటలతో సందడి చేశారు. అనంతరం ఓనసద్యలో ప్రత్యేక వంటకాలను రుచి చూసి ఆనందించారు. పాఠశాల యాజమాన్యం సైజుథామస్ మరియు షింటో ఇమాన్యుల్ మాట్లాడుతూ ఓనం పండుగ ఐక్యత, సాంప్రదాయాల ప్రతీకగా ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు-సెప్టెంబర్ నెలల్లో పది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగలో పూలరంగోలి, వల్లి కలి ఆటలు, ఓనసద్య విందు ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న రమేష్

లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్, 05 ప్రభాత వార్త



మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదిన పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ రోడ్డు రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి డీఈవో సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అజయ్ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ ప్రిన్సిపల్ మెమెంటు వినతి పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వరాల రమేష్ చిన్నమండెం ఏపీ మోడల్ స్కూలులో ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దరు తోపాటు పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారని ఆయన అన్నారు లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో ఇప్పటికీ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని మంత్రి కొనియాడారు ఈ కార్యక్రమంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ శ్రీనివాస్ రాజు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్, తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదిమూలం రామచంద్ర, ఆపస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కోసువారిపల్లెలో ముగిసిన పవిత్రోత్సవాలు

తంబళ్లపల్లె సెప్టెంబర్ 5. ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉదయం టిటిడి డిప్యూటీ ఈవో వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆగమ సలహాదారు ఆచార్య కే శ్రీనివాస్, ఆచార్య కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ స్వామి, మధు స్వామిలు వైకుంఠ వాసునికి చతుష్టార్చన, మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, పవిత్ర విసర్జన, స్నపన తిరుమంజనం, పవిత్ర వితరణ, చక్రస్నానం నిర్వహణ అనంతరం స్వామివారిని పల్లకిలో వీధి ఉత్సవం లో భాగంగా కోసువారిపల్లె పురవీధుల్లో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంతో నాలుగు రోజులుగా స్వామివారికి జరుగుతున్న పవిత్రోత్సవాలు ముగిసినట్లు టిటిడి అధికారులు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మంత్రి సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా బద్దిపల్లి ప్రాథమిక పాఠశాల రామశెట్టి గీతాంజలిని శుక్రవారం రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చేకూరి శ్రీధర్‌లు సన్మానం చేశారు. బద్దిపల్లి పాఠశాలలో విద్యార్థుల ఎండోర్‌మెంట్, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, స్పోకన్ ఇంగ్లీష్, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. అంతేకాకుండా పాఠశాలలో మంచి బోధన పరికరాలతో కృత్యాధర బోధన చేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడంతో ఈమె సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడంతో జ్ఞాపికను బహుకరించి సన్మానించారు. ఎంఈఓ ద్వారకనాథ్, సహచర ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పీలేరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

మండలంలోని జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధరం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు దేశమంతా కూడా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నారని ఈయన భారత దేశ మొదటి ఉపరాష్ట్రపతి గాను తర్వాత రెండవ రాష్ట్రపతిగాను పనిచేశారు ఇలా ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ అత్యున్నత స్థానం పొందినటువంటి ఈయన ఉపాధ్యాయ వృత్తికే తలమానికంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. తర్వాత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతు లు ప్రధానం చేశారు తర్వాత పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి గణనీయంగా కృషి చేస్తున్నటువంటి ఉపాధ్యాయులందరినీ పూలమాలతో సత్కరించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్ లక్ష్మీదేవి రామమూర్తి రమణయ్య ఆనందరాజు అశోక్ కుమార్ ఫారూఖ్ మరియు సురేంద్రనాథ్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా పాఠశాల ఉపాధ్యాయులందరికీ బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.




ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానిస్తున్న దృశ్యం

## మహిళల రక్షణకు 'శక్తి యాప్'

### - రిమ్స్ ఎస్సై సుభాష్ చంద్రబోస్

కడప క్రైం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

మహిళలు, బాలికల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా రూపొందించిన శక్తి యాప్‌ను ఉపయోగించుకొని తక్షణమే పోలీసుల సహాయం పొందాలని రిమ్స్ ఎస్సై సుభాష్ చంద్రబోస్ సూచించారు. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు రిమ్స్ పీఎస్ ఎస్సై ఆధ్వర్యంలో నగరవనం వద్ద సందర్శకులకు యాప్ గురించి అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నప్పుడు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్సై సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ప్రతి మహిళా, బాలికా తమ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని యాప్‌లో తమ వ్యక్తిగత వివరాలను, ఫోన్ నంబరును నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

### సహాయం పొందడం చాలా సులువు..

మీరు ఎప్పుడైనా ప్రమాదంలో ఉన్నారని భావిస్తే యాప్‌లోని ఎస్‌ఓఎస్ బటన్‌నొక్కాలి. లేదా 112 నంబరుకు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. మీరు ఫిర్యాదు చేసిన వెంటనే కేవలం 10 నిమిషాల్లోనే సమీపంలోని పోలీసులు మీ వద్దకు చేరుకొని సహాయం అందిస్తారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ నంబర్లను ఉపయోగించుకోవచ్చని రిమ్స్ పీఎస్ పోలీసులు సూచించారు. పిల్లలకు సంబంధించిన సమస్యల కోసం చైల్డ్‌లైన్ 1098, గృహ హింస 181, మహిళల వేధింపులకు 1091, సైబర్ టోల్ ఫ్రీ 1930 నంబర్లను, పోలీసు శాఖ అందిస్తున్న సేవలన్నిటినీ సద్వినియోగం చేసుకోవాలని తమకు తాము రక్షణ కల్పించుకోవాలని ఎస్సై కోరారు.

### రోడ్డు భద్రతా నిబంధనలు పాటించండి

సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రైవింగ్‌లో ఫోన్ మాట్లాడడం ప్రమాదకరమని హెచ్చరించారు. అందరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని సుభాష్ చంద్రబోస్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సర్వేపల్లి జయంతి వేడుకలు



బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

పట్టణంలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం మనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పరిపాలనాధికారి సాయిక్రిష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దేది వారేనని వారి సేవలను కొనియాడారు. అనంతరం సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు అధ్యాపకులను సత్కరించిన విద్యార్థులు వారి ఆశీస్సులు అందుకున్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌ని సన్మానించిన తెదేపా శ్రేణులు



ఖాజీపేట, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:

రాష్ట్ర గ్రంథాలయం డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన ఖాజీపేట తెదేపా మండల కన్వీనర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డిని తెదేపా శ్రేణులు శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి జెండాల మహబూబ్ బాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, నీటి సంఘం ప్రాజెక్టు డైరెక్టర్ నంద్యాల సుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కమలాపురం గౌస్ మరియు జండాల ఫజిలు, రెహమాన్, డీలరు ఓబుల్ రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రంథాలయ డైరెక్టర్ గా నియమితులైన తిప్పిరెడ్డి లక్ష్మి రెడ్డిని వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతని పరిపూర్ణంగా నిర్వహిస్తూ మండలంలో తెదేపాని మరింత పటిష్టం చేస్తానని తెలిపారు.

## బంకపాలెంను ఫీల్డ్ విజిట్ చేసిన మున్సిపల్ కమిషనర్



బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 5 ,ప్రభాతవార్త

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకపాలెంను శుక్రవారం మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ఫీల్డ్ విజిట్ చేశారు.బంకపాలెం నందు నీరు రావడంలేదని ఎవరో ఒక వ్యక్తి స్లాబ్ వేసుకోవడం కోసం తెచ్చిన ట్యాంకర్ ను చూపించి ప్రైవేట్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసుకుంటున్నామని సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తన దృష్టికి వచ్చిందని అలా చేయడం తగదన్నారు. ప్రస్తుతం బద్వేల్ పురపాలక సంఘం నందు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య లేదనీ, మౌళిక సదుపాయాలకు సంబంధించి అన్నీ సచివాలయాలలో కంప్లైంట్ రిజిస్టర్ పెట్టడం జరిగినదన్నారు. లైటింగ్ మరియు శానిటేషన్ సమస్యలు ఏవైనా ఉంటే రెండు రోజుల లోపల పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. బంకపాలెం వెళ్లే రోడ్డు నందు తక్షణమే కంపచెట్లు తొలగించాలని సిబ్బందికి సూచించడంతో తక్షణమే జెసిబితో పనులు పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు.

## దేశ ప్రజా ప్రయోజనాల కోసమే జీఎస్టీ తగ్గింపు..



కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

పేద వ్యాపార వర్గాలతోపాటు ఇతరులకు ఉపయోగడేలా జీఎస్టీ తగ్గింపు విషయంలో కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీజేపీ నాయకుడు వంగల శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కడపలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పాలన కొనసాగిస్తోందన్నారు. జీఎస్టీ తగ్గించడమనేది దేశంలోనే తొలిసారిగా ప్రజలు తెలుసుకోవాలన్నారు. రైతులు మొదలుకొని చేతివృత్తుల వారు, ఇతర వ్యాపారులకు ఇబ్బందికరంగా మారిన జీఎస్టీ విషయంలో అనేక సవరణలు చేయడం జరిగిందన్నారు. పన్నులోని సరళీకృత వల్ల పరిపాలన, అమలు సలభం అవుతాయన్నారు. వినియోగదారుల కోణం నుంచి చూస్తే వస్తువుల మీద మొత్తం పన్ను భారం 25-30 శాతం వరకు తగ్గనుందన్నారు. ఈ విషయంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, ప్రధాన కార్యదర్శి కామినేని ప్రవీణ్ నాయుడు, జిల్లా కార్యదర్శి చాగలమర్రి ఓబులేసు, బీజేవైఎం నాయకులు సురేంద్ర, హరి కృష్ణ, ఈశ్వర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ఘన సత్కారం

### విద్యారంగంలో సేవలపై చక్రపాణిరెడ్డికీ ప్రశంస



వేంపల్లె సెప్టెంబర్:05:(ప్రభాత వార్త)

కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి చేతుల మీదుగా స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి కీ ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయు దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ(ఇంటాక్), లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి కీ సత్కరించి, ప్రశంసించారు. ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద విద్యా బుద్దులు నేర్చుకున్న విధ్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడమే గురువులకీ నిజమైన సంతోషమన్నారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు, ఇంటాక్ కన్వీనర్ కె.చిన్నప్ప రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, యోగివేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.పద్మజ తదితరులు ప్రశంగించారు. అలాగే కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గురువు చెప్పిన మార్గంలో నడిచి, ఉత్తమ విధ్యార్థులుగా, తమ తల్లిదండ్రుల ఆశయాలకు అణుగుణంగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## గంగ ఓడికి తరలిన గణనాథుడు

ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని పలువురు వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు శుక్రవారం పదవ రోజు గణపయ్యకు నిమజ్జన మహోత్సవం నిర్వహించారు. స్థానిక పిడబ్ల్యూ ఆఫీస్ లోని శ్రీ రామ సేన యూత్ వారు నిర్వహించిన వినాయకుని ప్రతిమను పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ వినాయకుని దగ్గర నిర్వహించిన వేలంపాటలో ఒక లక్ష ఐదు వేలకు మెరువ నరేష్ అనే వ్యక్తి వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా పేలుళ్ల, డప్పు వాయిద్యాల నడుమ రంగులు చల్లుకుంటూ ఆనందంగా స్వామి వారి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. కాగా నిమజ్జనం నిర్వహించే కామనూరు బ్రిడ్జ్, అల్లాడుపల్లె కుందూ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## సీనియర్ ఉపాధ్యాయులకు సన్మానం



దువ్వూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులను పలువురు సన్మానించారు. మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగు అధ్యాపకుడు కొండయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు ఖాజావలిని సాటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని అందులో భాగంగా విద్యాశాఖకు చేసిన సేవలను గుర్తించి ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుతున్నారన్నారు. అందులో భాగంగా చదువుతో పాటు సంస్కరణలు నేర్పిన గురువును సన్మానించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, రామయ్య, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురువులు అజ్ఞానాన్ని తొలగించే మార్గదర్శులు



ప్రొద్దుటూరు అర్బన్ , సెప్టెంబర్ 5, ప్రభాత వార్త :

అజ్ఞానాన్ని తొలగించే మార్గదర్శి గురువు అని రోటరీ క్లబ్ గురుపూజోత్సవంలో పాల్గొన్న వక్తలు తెలిపారు. శుక్రవారం స్థానిక గాంధీ రోడ్డు లోని రోటరీ క్లబ్ నందు ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ గురువులు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి, జీవిత మార్గాన్ని చూపించి, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేర్చడం, వారిలో అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే మార్గదర్శి, స్ఫూర్తిదాయకుడు అని కొనియాడారు. నేటి కాలంలో కూడా గురువు తన శిష్యులకు సరైన మార్గాన్ని చూపించి, వారిలో నిజమైన జ్ఞానాన్ని నింపి, వారిని ఉన్నతమైన జీవితం వైపు నడిపించే కీలక పాత్ర పోషిస్తున్నాడని వివరించారు. ప్రతి ఒక్కరూ గురువులను గుర్తించి గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా రాజుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు కె.వి. విజయమోహన్ రెడ్డి, చెన్నమరాజుపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు జి.శ్రీధర్ శర్మ, యనమల సుబ్రమణ్యం, ప్రొద్దుటూరు 2వ వార్డ్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయురాళ్ళు జి. వెంకటలక్ష్మి, బి. రేణుక లకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె. చదువులబాబు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వరరెడ్డి, సెక్రటరి షేక్ బాబా, రోటరీ సర్వీసెన్ కాంప్లెక్స్ ట్రస్ట్ ప్రెసిడెంట్ కోటా శివకుమార్, సెక్రెటరి యం.వి.యన్. ప్రభు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ బి. భారతి, సెక్రెటరి కె. సాయిప్రీతి, మాస్టర్ ఆఫ్ సెర్మనీలుగా రోటేరియన్లు బేపారి జాకీర్, దొంతు బాలాజి, రొటేరియన్లు బాల సూర్యారావు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## పొలం గట్లపై గడ్డి తొలగింపు పంటకు రక్షణ..

సుండుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మండలం ఆరోగ్యపురం గ్రామానికి చెందిన జిల్లా ఉత్తమ ఆదర్శ రైతు తన వరి పొలం గట్లపై గడ్డి మొక్కలను తొలగించారు. గట్లపై గడ్డి పెరగడం వలన ఎలుకలు, పాములు, పురుగులు చేరడం వల్ల పంటకు ముప్పు ఏర్పడుతుందని ఆయన చెప్పారు. అలాగే మందు పిచికారి చేసినప్పుడు కీటకాలు గడ్డిలో దాక్కుని తిరిగి పంటపై పడి నష్టం చేస్తాయని తెలిపారు. గడ్డి తొలగించడం వల్ల పంట రక్షణతో పాటు దిగుబడి కూడా మెరుగుపడుతుందని సూచించారు.

